# <u>పత్రికా ప్రకటన</u>

తేది.17.07.2017.

## పాత కరెన్సీ నోట్లను మార్పిడీ చేస్తున్న 8 మంది సభ్యుల ముఠా అరెస్ట్

### *రూ.50,31000/-లు పాత కరెన్సీ నోట్లు స్వాధీనం*

ప్రభుత్వం రద్దు చేసిన పాత కరెన్సీ నోట్లను కమీషనర్ పద్దతిలో మార్చేందుకు సన్నద్ధమైన 8 మంది సభ్యుల ముఠాను ది.17.7.17న సెంట్రల్‌జోన్ ఏసిపి శ్రీ ఎన్.సత్యానందం మరియు టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ మురళీధర్ గార్ల స్వీయ పర్యవేక్షణలో పటమట మరియు టాస్క్‌ఫోర్స్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించి 8 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.50,31000/-ల పాత కరెన్సీ నోట్లను (రూ.500/-లు మరియు రూ.1,000/-లు) స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మణిఖంఠ జనరల్‌స్టోర్స్‌లో ఒక ముఠా పాత కరెన్సీనోట్లను కమీషన్ పద్దతిలో మార్చేందుకు సన్నద్ధమైనట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి **(1) పటమటకు చెందిన ఊరా వెంకటేశ్వరరావు (50), (2) అయోధ్యనగర్‌కు చెందిన పసుపులేటి ఉమామహేశ్వరరావు (52), (3)** పెనమలూరుకు చెందిన **షేక్ హుస్సేన్ (48), (4) కృష్ణలంక** క్రొత్త **ఆర్.టి.సి.కి** చెందిన **విశ్వనాథ్‌పల్లి యోహాన్‌కుమార్ వర్మ అలియాస్ కుమార్ (43), (5) భారతీనగర్‌కు చెందిన కేదరనాథ్ విమల్‌కిశోర్ అలియాస్ సింగ్ (50), (6) కంకిపాడుకు చెందిన కలపాల సురేష్ (50), (7) మాచవరానికి చెందిన వనపల్లి కాశీవిశ్వనథ్ వర్మ అలియాస్ వర్మ (42) మరియు (8) పాయకాపురానికి చెందిన కమ్మవరపు ఏసుపాదం (53)లను** అదుపులోకి తీసుకుని విచారిచంచడం జరిగింది. విచారణలో నిందితులు రూ.50 లక్షల పాత కరెన్సీ నోట్లకు బదులు రూ.15 లక్షల క్రొత్త కరెన్సీ నోట్లు మార్పిడీ చేయడానికి సిద్దపడినట్లు వెల్లడవడంతో నిందితులను అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి రూ.50,31,000/-ల పాత కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --